ChimataMusic.com

# నిన్న నీవు నాకెంతో దూరం..

**చిత్రం: తలంబ్రాలు** (1986)

**పాడినవారు:** S P **బాలు**, P **సుశీల**

**గీతరచయిత: మల్లెమాల**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

నిన్న నీవు నాకెంతో దూరం.. దూరం దూరం దూరం

నీవె నాకు ఈనాడు ప్రాణం.. ప్రాణం ప్రాణం ప్రాణం

కంటిలో.. పాపలా!!

తేనెలో.. తీపిలా!!

తోడుగా నాతో వుండిపో!!

నిన్న నీవు నాకెంతో దూరం.. దూరం దూరం దూరం

నీవె నాకు ఈనాడు ప్రాణం.. ప్రాణం ప్రాణం ప్రాణం

కంటిలో.. పాపలా!!

తేనెలో.. తీపిలా!!

నీడలా నాతో వుండిపో!!

**చరణం 1:**

నీలాల నింగి ఒంగి.. నేల చెవిలో ఇలా అంది

నీలాల నింగి ఒంగీ.. నేల చెవిలో ఇలా అంది

నీవున్నదాకా నేనున్నదాకా వుంటుంది ప్రేమన్నదీ!!

ఆ ప్రేమ నాలో వుంది.. నీ పొందునే కోరుకుంది..

ఆ ప్రేమ నాలో వుందీ.. నీ పొందునే కోరుకుంది..

ఈ జన్మకైనా ఏ జన్మకైనా సరిలేరు మనకన్నదీ!!

పరువాల పందిట్లొ సరదాల సందిట్లొ పండాలి వలపన్నదీ..హొయ్

సరిలేని సుద్దుల్లొ విడిపోని ముద్దుల్లొ మునగాలి మనమన్నదీ..

నిన్న నీవు నాకెంతో దూరం.. దూరం దూరం దూరం

నీవె నాకు ఈనాడు ప్రాణం.. ప్రాణం ప్రాణం ప్రాణం

కంటిలో.. పాపలా!!

తేనెలో.. తీపిలా!!

నీడలా నాతో వుండిపో.. హో!!

## చరణం 2:

గోదారి కెరటంలోన.. గోరంత సొగసే వుంది.. హొయ్

గోదారి కెరటంలోనా.. గోరంత సొగసే వుంది..

నీరెండలాంటి నీ చూపులోన కొండంత సొగసున్నదీ!!

కార్తీక పున్నమిలోన.. కాసింత హాయెవుంది..

కార్తీక పున్నమిలోనా.. కాసింత హాయెవుంది..

ఏ వేళనైన నీ నీడలోన ఎనలేని హాయున్నదీ!!

కడసంధ్య వాకిట్లొ కాపున్న చీకట్లొ కరగాలి వయసన్నదీ..హొయ్

చిరునవ్వు చిందుల్లొ మురిపాల విందుల్లొ సాగాలి మనమన్నదీ..హొయ్

నిన్న నీవు నాకెంతో దూరం.. దూరం దూరం దూరం

నీవె నాకు ఈనాడు ప్రాణం.. ప్రాణం ప్రాణం ప్రాణం

కంటిలో.. పాపలా!!

తేనెలో.. తీపిలా!!

నీడలా నాతో వుండిపో.. ఓ!!

నిన్న నీవు నాకెంతో దూరం.. దూరం దూరం దూరం

నీవె నాకు ఈనాడు ప్రాణం.. ప్రాణం ప్రాణం ప్రాణం!!